విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 19, మార్చి 2024 | 8 పేజీలు

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు

విశాలాంధ్ర-కడప: రాబోవు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని జిల్లా ఎన్నికల అధికారి విజయరామరాజు సూచించారు. వేముల మండలం రాచకుంటపల్లె గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు చోటు చేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్నికలు జరిగే సమయానికి ఎండలు విపరీతంగా ఉంటాయని, ఓటర్లకు మంచినీటి వసతి కల్పించాల న్నారు గ్రామంలోని బైండోవర్ కేసుల వివరాలను తెలుసు కున్నారు. ఆయన వెంట ఓఎస్డీ అనిల్ కుమార్‌రెడ్డి, పులివెందుల ఆర్డీవో వెంకటేసులు, తహశీల్దార్ భగవతి, ఎస్ఐ ధనుంజయుడు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు పక్కాగా ఉండాలి

జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-పీలేరు: జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణా రావుతో కలిసి పీలేరు మండల పరిధిలోని ఎస్ జి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మార్కెట్ యార్డ్ నందు ఏర్పాటుచేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ... జిల్లాలో మొత్తం 1609 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ఎన్ని కల కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు త్రాగు నీరు, నీటి వసతితో మరుగుదొడ్డి, ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, లైటింగ్ పరికరాలు ఉండాల న్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి ర్యాంపు తప్ప నిసరిగా ఉండాలన్నారు. తాహసి ల్దార్లు, ఈఆర్ ఓలు, జిల్లా అధికారులు పోలింగ్ కేంద్రాలను తప్పనిసరిగా సందర్శించి కనీస వసతులు లేని స్కూల్స్, కాలేజీల వివరాలు గుర్తించి అక్కడ అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి

-5లో

టీడీపీతోనే రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర- కమలాపురం : రాష్ట్ర బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేస్తుందని రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి యువ నాయకుడు పుత్తా చైతన్య రెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని తురకపల్లె .పందిర్ల పల్లె గ్రామంలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు పై వివరిస్తూ ముందుకు సాగారు సంక్షేమ పథకాలు టిడిపి ప్రభుత్వం సాధ్యమని అనిప్రజలకు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ అధికారం లో రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం క్రింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాల నిండిననా ప్రతి స్త్రీకి 1500 చొప్పున ప్రతినెల అకౌంట్ లో జమచేయడం, ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అందరికీ రూ. 15 వేల తల్లికి వందనం

-5లో

పేరుకే ఓపెన్..

అంతా చూచి రాతలే.!

జోరుగా మాస్ కాపీయింగ్

విశాలాంధ్ర-రాజంపేట: ఓపెన్ టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలు రాజంపేట మండలంలో విద్యార్థులు చాలా ఓపెన్ గా రాస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పది, ఇంటర్మీడియట్ దూర విద్యా పరీక్షలు రాజంపేట మండలంలో మన్నూరు ఉన్నత పాఠశాల, జెడ్పి బాలికోన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఐతే, పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు పుస్తకాలు పెట్టి అడ్డు, అదుపు లేకుండా మాస్ కాపీయింగ్ కు పాల్పడుతున్నట్లు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. దూర విద్య కో ఆర్డినేటర్లు ఒక్కో విద్యార్థి నుంచి రూ 15 వేలు నుంచి రూ 20 వేలు వరకు వసూలు చేసి మాస్ కాపీయింగ్ కు స్వయంగా వారే బేరసారాలు పెట్టి సహకరిస్తునట్లు సమాచారం. సోమవారం స్టేట్ అబ్జర్వర్ మాస్తాన్నయ్య పరీక్ష కేంద్రాలు తనిఖీ చేసినప్పటికీ ఫలితం లేదని, ఆయన వెళ్ళగానే పుస్తకాలతో కాపీయింగ్ షరా మాములేనని పరీక్షలు రాసిన విద్యార్థులే చర్చించుకుంటున్నారు. ప్రతిభ, ప్రావీణ్యం ఉండి., పాఠశాలకు వెళ్లి చదువుకునే అవకాశం లేని

సమాజ అవసరాలను తీర్చేలా

విద్యా విధానం

నైపుణ్య ఆధారిత విద్యను అందుకోవడం విద్యార్థుల బాధ్యత

ఓరియంటేషన్ కార్యక్రమంలో వైవియు వీసీ ఆచార్య చింతా సుధాకర్

విశాలాంధ్ర-కడప వైవీయూ : జాతీయ విద్యా విధానం - 2020 ద్వారా సమాజ అవసరాలను తీర్చేలా విద్యా విధానం రూపొందించాలని యోగివేమన విశ్వవిద్యాలయం, ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. యూనిసెఫ్, వైవియు, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి, బోర్డు ఫర్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రూ ఎడ్యుకేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎల్ ఐ పి)' పై ఒక రోజు ఓరియంటేషన్ కార్యక్రమం

-2లో

సుంకేసులలో భారతి సిమెంట్స్ కొలతలు !

వ్యతిరేకిస్తున్న పలువురు గ్రామస్తులు- నిలిపేస్తాం : తాహసీల్దార్ సౌభాగ్యలక్ష్మీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండలంలోని తిప్పలూరు గ్రామ పంచాయతీ పరిధిలో గల టిసుంకేసుల గ్రామాన్ని తమ పరిశ్రమలో కలుపుకొనేందుకు వీలుగా సమీపంలోని భారతి సిమెంట్స్ పరిశ్రమ యాజమాన్యం ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా గ్రామాన్ని స్వాధీనం చేసుకొనే క్రమంలో పరిహారం చెల్లించేందుకు వీలుగా నివాస గృహాలు, కలందొడ్లు, ఇతరత్రా ప్రజా ఆస్తులకు కొలతలు నిర్వహిస్తు న్నారు. అయితే నిబంధనలకు విరుద్దంగా పరిశ్రమ యాజమాన్యం ఏకపక్ష వైఖరితో గ్రామాన్ని స్వాధీ నం చేసుకొనేందుకు చర్యలు ప్రారంభించ డంపై పలువురు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబందిత ప్రభుత్వ అధికారుల సమక్షంలో ప్రజాభిప్రాయం సేకరించి తగిన నష్టపరిహారంతో గ్రామస్తులను సంతృప్తిపరచాల్సిన బాధ్యత పరిశ్రమ యాజమాన్యంపై ఉంది. అయితే ఇటీవల ప్రభుత్వ అధికారులు లేకుండా పరిశ్రమ ప్రతినిధులే గ్రామం లో సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. కొంత మంది ఈ ప్రక్రియను సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రారంభిస్తే బాగుంటుందని అభ్యంత రం వ్యక్తం చేశా రు. అయినప్పటికీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న విషయాన్ని కూడా మరు గున ఉంచి ఆదివారం నుండి కొలతల ప్రక్రియ కు శ్రీకా రం చుట్టడం విమర్శల కు దారితీ స్తోంది. ఆగమేఘా లపై యాజమాన్యం ఈ చర్యలకు ఎందుకు ఉపక్ర మించిందన్న వాదన వినిపిస్తోంది. పరిశ్రమలు విస్తరణ పేరిట సమీపం లోని పొలాలు, గ్రామాలను స్వాధీనపరచు కోవడం సర్వసాధారణ మే. అయితే ప్రజలను ఒప్పించి వారి కి తగిన నష్టపరిహారాన్ని చెల్లించడం ద్వారా ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాకాకుండా యాజ మాన్యాలు ఏకపక్షంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విఘాతమని చెప్పకతప్పదు.

నిలిపేస్తాం - తాహసీల్దార్ సౌభాగ్యలక్ష్మీ: జిల్లా జాయింట్ కలెక్టర్ అనుమతితో సిమెంటు పరిశ్రమ యాజమాన్యం చర్యలకు ఉపక్రమించిందని మండల తాహసీల్దార్ సౌభాగ్యలక్ష్మీ పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణపై ఆమె వివరణ ఇస్తూ గ్రామస్తులు సమ్మతించని పక్షంలో ప్రభుత్వ యంత్రాంగం ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని సమాధానం ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో గ్రామంలో కొలతల కార్యక్రమాన్ని నిలిపివేస్తామన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వేంపల్లి: పులివెందుల నియోజకవర్గం వేంపల్లి లో మానవతా సేవా సంస్థ అధ్యక్షుడు చెల్లా బాలాజీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటిసి రవి కుమార్ రెడ్డి కోరారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని స్థానిక వైయస్సార్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అలాగే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ సేవ కార్యక్ర మాలు ప్రశంశనీయమన్నారు. ప్రయాణికులు, బాటసారుల కోసం చలివేంద్రాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి, ఛైర్మన్ చక్రపాణి రెడ్డి, సహాయ ఛైర్మన్ రవిశంకర్ గౌడ్, డైరెక్టర్ డాక్టర్ రాజారాం, ఓబుల్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, ఎంపిటిసి భారతీ, కోశాధికారి శ్రావణ్ కుమార్, డాక్టర్ అరుణ్, గోపి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణుల స్థితిగతులపై సామాజిక సర్వే

విశాలాంధ్ర-వేంపల్లె: వేంపల్లె మండలం ఆర్కే వ్యాలీ ట్రిబుల్ఐటీ కళాశాల (ఒంగోలు)కు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామీణుల ఆర్థిక స్థితిగతులపై సోమవారం కుమ్మరాంపల్లె గ్రామంలో ఇంటింటా సామాజిక సర్వే నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వారం రోజుల క్యాంపు కార్యక్రమంలో భాగంగా వారు మండల పరిధిలోని కుమ్మరాంపల్లె గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారం రోజుల ఏర్పాటు క్యాంపులో భాగంగా మిగిలిన ఆరు రోజుల పాటు చదువు ఆవశ్యకత, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం-పరిశుభ్రత తదితర సామాజిక అంశాలపై అవగాహన కల్పించనున్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ క్యాంపులో భాగంగా గ్రామంలో మొక్కల పెంపకం, ఆరోగ్య భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తా మన్నారు. గ్రామస్థులు సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

వైసీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శిగా పల్లె సుబ్బరామిరెడ్డి

విశాలాంధ్ర-కడప: అన్నమయ్య జిల్లా వైసీపీ రైతు విభాగం జిల్లా కార్యదర్శిగా పల్లె సుబ్బ రామిరెడ్డిని నియమిస్తూ వైసీపీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసింది. సిద్దవటం మండలం లోని మాధవరం-1 గ్రామానికి చెందిన పల్లె సుబ్బరామిరెడ్డి గతంలో రైతు విభాగం సిద్దవటం మండల కన్వీనర్‌గా గత 5 సంవత్సరాలు పనిచేశారు. వైసీపీ అధిష్టానం ఆయన సేవలను గుర్తించి జిల్లా కార్యదర్శిగా నియమిం చింది. తనకు పదవి లభించేందుకు కృషి చేసినందుకు రాజంపేట ఎంఎల్ఏ మేడా మల్లికార్జున రెడ్డికి, జెడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి, ఎంపీ మిథున్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పుట్టా సమక్షంలో టీడీపీలో పలువురి చేరిక

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన అమీర్ భాష,నాగిరెడ్డి, దావూద్ భాష, జాగీర్, మన్సూర్, సుబ్బరాయుడు, ముస్లీన్,ని సార్, ఫక్రుద్దీన్, బషీర్ తదితరులు మైదుకూరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నాకు మద్దతు తెలిపి, నాగెలుపు కోసం కృషి చేస్తామని చెప్పడం చాలా సంతోషం, నాగెలుపు కోసం కృషి చేసే వారందరినీ నేను ఎప్పుడు మర్చిపోను అని మీకు నేను ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మారుతి, ఆకుల కృష్ణయ్య, సుబ్బరాయుడు, అక్బర్, రాకెట్ రఫీ, అన్వర్, నాయబ్, తదితర నేతలు పాల్గొన్నారు.

పెన్షన్‌పై అవ్వాతాతల ఆందోళన

విశాలాంధ్ర-పులివెందుల: సామాజిక భద్రతా పెన్షన్‌పై అవ్వా తాతలు ఆందోళనకు గురవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంతో ఎన్నికల కమిషన్ వాలంటీర్లను దూరంగా ఉంచింది. ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ సొమ్ము ఇంటి వద్దకు వచ్చి అందించే వాలంటీర్లు ఎన్నికల నియమావళి ప్రకారం వారు సేవలకు దూరంగా ఉండిపోనుండటంతో అవ్వా తాతలు అయోమయానికి గురవుతున్నారు. ముఖ్య మంత్రిగా జగన్ ప్రమాణం చేసిన రోజున పింఛన్ సొమ్మును ఇంటి వద్దకే అందిస్తామని, అందుకు వాలంటీర్ల వ్యవస్థ తీసుకొచ్చారు. అప్పటి నుండి మార్చి వరకు వాలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి అవ్వాతాలకు పింఛన్ సొమ్ము అందజేస్తున్నారు. ఈ దఫా ఏప్రిల్ నెల రాబోతోంది. ఇదే సమయంలో ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల విధులకు వాలంటీర్లను వినియోగిం చరా దని ఎన్నికల కమిషన్ తేల్చి చెప్పింది. మరి ఎవరు పింఛన్ సొమ్ము అంద జేస్తారన్న అంశంపై ఇంత వరకు స్పష్టతరాలేదు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ పింఛన్ సొమ్ము గురించి ఎవ్వరూ ఆందోళ చెందా ల్సిన అవసరం లేదన్నారు. యధావిధిగా పింఛన్ సొమ్ము ఒకటో తేదీన అందజేస్తామన్నారు. అయితే త్వరలో పింఛన్ సొమ్ము పంపిణీ ప్రక్రియకు సంబం ధించి మార్గదర్శకాలు విడుదవుతాయన్నారు. అప్పుడు విధి విధానాల ప్రకారం పింఛన్ సొమ్ము ఇంటి వద్దకే వచ్చి అవ్వాతాతలకు అందజేస్తామన్నారు.

క్షయ అంటువ్యాధి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఈ క్షయ వ్యాధి మానవాళికి వచ్చే జబ్బులలో చాలా భయంకరమైనది వీటికి చిన్న పెద్ద స్త్రీలు పురుషులు ఉన్నవారు లేనివారు పల్లెవాసులు పట్నవాసులు అనే తేడాలు లేకుండా అందరికీ రావచ్చునని డాక్టర్ ఉబేదుల్లా అన్నారు. సోమవారం స్థానిక పెద్ద దర్గాలో నిర్వహిం చిన కార్యక్రమములో ఆయన సభను ఉద్దేశించి మాట్లాడారు. క్షయ ఒక భయంకరమైన అంటువ్యాధి. క్షయ వ్యాధి బహు పెద్ద ప్రజా ఆరోగ్య సమస్య జరుగుతున్న మరణాలలో క్షయ వ్యాధి వలననే అతి ఎక్కువమంది క్షయ వ్యాధికి ఇతర రోగాల మాదిరి సీజన్ చేయాలి జాతీయ అంతర్జాతీయ విపత్తుగా వ్యాధిని అదుపు చేయుటకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛం దంగా యుద్ద ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి అని ఆయన తెలిపారు. అనంతరం డాక్టర్ భరత కృష్ణ మాట్లాడుతూ విద్య లేని వారికి పొగాకు తాగే వారికి మద్యం సేవించే వారికి బీడీ కార్మికులకు సున్నం సిమెంట్ దుమ్ము ధూళి గల ఫ్యాక్టరీలలో పని చేసే వారికి సన్నిహితం పర స్త్రీ పురుష లైంగిక సంపర్కుల గల ఎయిడ్స్ మరియు షుగర్ వ్యాధిగ్రస్తులలో ఈ క్షయ వ్యాధి ఎక్కువగా కనిపించని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులకు వ్యాధి చికిత్స సమయంలో ప్రభుత్వం వారిచే నెలకు 500 రూపాయల చొప్పున పోషకాహారం కొరకు ఆర్థిక సహాయం ఇవ్వబడును. అదే మాదిరిగా ప్రజలలోని క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిం చిన వారికి 500 పారి తోషకము ఇవ్వబడునని ఎస్ టి ఎస్ బి.సుబ్బారా యుదు తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సమన్వ యకర్త రాహుల్, డాక్టర్ ఒబేదుల్లా మరియు డాక్టర్ భరత కృష్ణ, జిల్లా సమన్వ యకర్త రాహుల్, లింక్ వర్కర్ స్కీం జిల్లా సమన్వయ కర్త అల్లావల్లి సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ చాంద్ భాషా ,శ్రీధర్, మధుర అమ్మ, సునీల్ పాల్గొన్నారు.

పేరుకే ఓపెన్.. అంతా చూచిరాతలే..!

(మొదటి పేజీ తరువాయి)

అభాగ్యులకు దూర విద్య ద్వారా ఉన్నత చదువులు చదువుకునేందుకు అవకాశం కల్పించి తద్వారా ప్రభుత్వ ఉద్యో గాలకు కూడా వారికి అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహిస్తోంది. దూర విద్య ద్వారా పట్టా పొంది వారు భవిష్యత్తులో కీలకమైన, ఉన్నతమైన పదవుల లో సేవలందించాల్సి ఉంటుంది. అయితే ఏమాత్రం ప్రతిభ లేని వారు సైతం దూర విద్య కోఆర్డినేటర్లకు ముడుపులు చెల్లించి మాస్ కాపీయింగ్ ద్వారా ఉత్తీర్ణత సాధించి కీలకమైన పదవులు, ఉద్యోగాలు అలంకరించినప్పుడు ప్రతిభ లేని అలాంటి వారి చేతిలో రాష్ట్రం, దేశం అధోగతి పాలు కావాల్సిందేనని, మాస్ కాపీయింగ్ ను అదుపు చేసి దేశ భవిష్యత్తును సంరక్షించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మేధావులు, సగటు మనిషి కోరుకుంటున్నారు.

పరీక్షలు సజావుగా జరిగాయి: మాస్ కాపీయింగ్ పై మండల విద్యా శాఖాధికారి-2 సుబ్బారాయుడు ను వివరణ కోరగా దూర విద్య విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడలేదని, పరీక్షలు సజావుగా జరిగాయని తెలియజేశారు.

సమాజ అవసరాలు తీర్చేలా విద్యావిధానం

(మొదటి పేజీ తరువాయి) వైవి యు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి అధ్యక్షతన విశ్వవిద్యాలయంలోని తాళ్లపాక అన్నమాచార్య సేనకాల్లో సోమ వారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని అంతర్జాతీయ స్థాయి అవకా శాలు అందుకునేలా, సమాజంలో ఎదురయ్యే సమ స్యల పరిష్కారం చూపేలా కరికులం ఉందన్నారు. విద్యార్థులు సమాజంలో భాగమని వారి వారి ప్రాజెక్టు ల్లో భాగంగా గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు సమగ్ర అధ్య యనం చేయాలన్నారు. వీలైతే పరిష్కార మార్గాల ను కూడా చూపాలని కోరారు. దేశ అభివృద్ధికి ఆటం కాలు గా మారిన సామాజిక రుగ్మతలను తొలగించే దిశగా అధ్యయనం సాగాలన్నారు. సమస్యలు ప్రభు త్వాల దృష్టికి తీసుకెళ్లాలా అధ్యయన నివేదిక ఉండా లన్నారు. స్కిల్ ఓరియెంటెడ్ కోర్సులలో చేరడం ద్వారా, ఇలాంటి శిక్షణలో భాగస్వాములు కావడం ద్వారా నైపుణ్యాలను పెంపొందించు కోవచ్చన్నారు. ప్రధానాచార్యులు ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్య, సమాజాభివృద్ధి, సామాజిక బాధ్యత,విద్యార్థి సంపూర్ణ ప్రగతి సాధించేలా జాతీయ విద్యా విధా నం- 2020 ఉందన్నారు. సిడిసి ఆచార్య కె. రఘు బాబు మాట్లాడుతూ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరిం చారు. వై వి యు కమ్యూనిటీ డెవలప్మెంట్ కోఆర్డి నేటర్ వీసీ సంపత్ కుమార్ కార్యక్రమాన్ని సమన్వ యం చేశారు. యునిసెఫ్ కన్సల్టెంట్ పి స్వాతి మాట్లా డుతూ అసర్, ఫ్రైమ్, నాస్ నివేదికల గురించి వివరి స్తూ లాంగ్వేజ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం ఆవశ్యక తను తెలిపారు.యునెసెఫ్ తెలంగాణ రాష్ట్ర కన్సల్టెం ట్ శ్రావ్య 'ప్రేరణ మిత్ర' కరదీపిక గురించి అవగా హన కల్పించారు. శిక్షణ ఫౌండేషన్ ఆపరేషన్ మేనేజ ర్ ఏ అప్పారావు ప్రేరణ మిత్ర యాప్ గురించి తెలి పారు. సమగ్ర శిక్ష అభియాన్ ఏఎంఓ ధనలక్ష్మి భాష అభివృద్ధి ప్రాధాన్యత గురించి తెలిపారు. కార్యక్రమం లో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన అబ్జర్వర్ వెంకటకృష్ణారెడ్డి

విశాలాంధ్ర-అట్లూరు : సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పదవ తరగతి అబ్జర్వర్ వెంకట కృష్ణారెడ్డి తనిఖీ చేసి పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు జరగకుండా పరీక్షలు జరిగేలా చూడాలని చీఫ్ ను ఆదేశించారు. అట్లూరు స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 172 మంది విద్యార్థి విద్యార్థులకు గాను168 మంది విద్యార్థులు హాజరైనారు. నలుగురు విద్యార్థులు పరీక్షల కు హాజరు కాలేదు. విద్యార్థులకు త్రాగునీరు సదుపాయాలు మౌలిక సదుపాయాలు అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లా ఫ్లయింగ్ అధికారి మైదుకూరు ఎంఈఓ కూడా తనిఖీ చేశారు. అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా అట్లూరు ఎస్సై కేసరాజు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కేజీబీవీలో 6వ తరగతి, ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లిలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో 2024-25 ఆరో తరగతి ప్రవేశం కొరకు అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు ఫారాలు స్థానిక కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. అలాగే 7, 8, 9 మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను స్థానిక పాఠశాలలో అప్పగించాలన్నారు.

పది పరీక్షలు ప్రారంభం

8 మంది విద్యార్థులు గైరాజరు

విశాలాంధ్ర - సుండుపల్లె: పదోవ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. సుండుపల్లె మండల వ్యాప్తంగా మూడు పరీక్ష కేంద్రాలలో 552 విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 544 మంది హాజరు కాగా, 8 మంది విద్యార్థులు గైరాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి-1 వెంకటేష్ నాయక్ తెలిపారు. జీకే రాచ పల్లి, సుండుపల్లె,రాయవరం మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు 274 మంది బాలురు,278 మంది బాలికలు మండలంలో పదవ తరగతి పరీక్షలకు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద తాగునీటితో పాటు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు పూర్తి అయ్యేవరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

సర్టిఫికేట్లు పోయినవి

వి. మనోహర తండ్రి వెంకట్రామయ్య, ఇంటి నెం. 2-88, తోటిహరిజనవాడ, కంబంవారిపల్లి మండలం, అన్నమయ్యజిల్లా. నేను పీలేరు నుండి కె.వి.పల్లికి మోటర్‌సైకిల్‌లో వెళ్తుండగా నాయొక్క **ఒరిజినల్ టీటీడీ సర్టిఫికేట్, ప్రొవిజినల్ సర్టిఫికేట్, మార్కులిస్టు** దారిపోయినవి. నా యొక్క **రిజిష్టర్ నెం 1709008.** పై సర్టిఫికేట్లు ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్‌కు తెలుపుగలరు.

కేసీపల్లిలో కోడ్ కూయలేదు

విశాలాంధ్ర– రామ సముద్రం: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ని కెసిపిల పంచాయతీలో ఎన్నికల కోడ్ కూయలేదంటూ ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా రామసముద్రం మండలంలో అక్కడక్కడ కొన్నిచోట్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు నవరత్నాల బోర్డులు ఉండగా విశాలాంధ్ర దినపత్రికలో రామసముద్రం మండలంలో కోడ్ లేసట్టేనా అనే కథనం ప్రచురితం కావడంతో వెంటనే ఎన్నికల రిటర్నింగ్ అధికారులు వాటిని తొలగించారు. అయితే అందుకు విరుద్ధంగా కేసిపల్లె పంచా యితీలో అలాగే ఉంచడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారింది. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి తక్షణం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు కోరుతున్నారు.

మిట్స్ ప్రొఫెసర్ పార్వతికి డాక్టరేట్

విశాలాంధ్ర-మదనపల్లి: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లి నందు ఇంగ్లీష్ అండ్ ఫారెన్ లాంగ్వేజ్ విభాగములో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఎం. పార్వతి డాక్టరేట్ పొందారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ నుంచి డాక్టర్ పట్టాను అందు కున్నట్లు, ఏ కంపరేటివ్ స్టూడెంట్ ఆఫ్ ది సెలెక్టెడ్ షార్ట్ ఫిక్షన్ ఆఫ్ ఆర్ కె నారాయణ అండ్ విలియం ఫాల్కనర్ అను అంశం పై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ను అంధించినట్లు ఆయన అన్నారు. కరెస్పాండెంట్ డాక్టర్. యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ సమీనా అభినం దనలు తెలియజేశారు.

మిట్టమల్లేశ్వరుడికి వెండిధారపాత్రల బహుకరణ

విశాలాంధ్ర- పులివెందుల: పులివెం దుల పట్టణంలో వెలసిన మిట్టమల్లేశ్వ రుడికి కూనపురి సుగుణ, రాము దంపతులు వెండిధార పాత్రను సోమవారం బహుకరించారు. ఈ సందర్భంగా ముందుగా ఆలయాన్ని సంప్రోక్షణ చేసి, అనంతరం పంచామృతాలతో శుద్ధి చేసి ఆవు పేడ ఆవు మూత్రము మంగళ ద్రవ్యాలతో సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రుద్ర పారాయణం, రుద్రాభిషేకం తదితర పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు రుద్రస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి, పాలక మండల సభ్యులు పొట్టిపాటి మాధవాచారి, నంగి సోమేశ్వరమ్మ, కాంబోజి మల్లికార్జున, మోట రాజశేఖర్, ఆకుల చంద్రావతి, వాణి, సూర్య లక్ష్మి, ఈవో రమణ సిబ్బంది పాల్గొన్నారు.

వలసపల్లి సర్పంచ్ సరస్వతమ్మ మృతి

వైసీపీ అభ్యర్థి నిసార్ అహ్మద్, సర్పంచులు చలపతి, మహేష్ బాబులు నివాళులు

విశాలాంధ్ర -మదనపల్లి: వలసపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ జీ. సరస్వతమ్మ (74) సోమవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె 2021లో వైఎస్ఆర్సిపి తరపున సర్పంచ్‌గా గెలుపొందారు. సుమారు మూడు ఏళ్ల పాటు ఈమె ఆధ్వర్యంలో కుమారుడు జి నాగరాజ రెడ్డి వలసపల్లి గ్రామపంచాయతీని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు. అనారోగ్యం కారణంగా సర్పంచ్ ఉదయం మృతి చెందారు. ఈమెకు ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. సర్పంచ్ మృతి వార్త తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి నరేష్ కుమార్ రెడ్డి, మదనపల్లి వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ నిసార్ అహ్మద్, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, జడ్పిటిసి ఉదయ్ కుమార్,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి, రాష్ట్ర యువ కాపునాడు అధ్యక్షులు మిద్దింటి కిషోర్, సర్పంచ్ లు మహేష్ బాబు,బీ వై యస్ రాష్ట్ర అధ్యక్షులు పునీత్,వెలుగు చంద్ర,తట్టి నాగరాజ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, కత్తి రాజు, దాబా కిషోర్,మాజీ ఎంపిటిసి చెంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఏపీ సమగ్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : ఉమ్మడి పార్టీల కలయికతో నిర్వహించిన ప్రజాగళం సభ సూపర్ హిట్ గా నిలిచిపోయిందని మదనపల్లి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష అన్నారు. టిడిపి-జనసేన -బిజెపిల ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం సభ లక్షల మంది స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేశారు.దీంతో వైకాపా నాయకుల్లో వణుకు మొదలైందని ఆయన పేర్కొన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో 2019 వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అరాచక,అవినీతి,ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో వెనుకబడిపోయిందన్నారు. వైసీపీ నాయకులు అవినీతితో డబ్బులు సంపాదించుకోవడమే ధ్యేయంగా పాలన సాగించాలని,ప్రజా సమస్యల పట్ల ఏమాత్రం వైసిపి ప్రజా ప్రతినిధులకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు.అనంతరం జనసేన సీనియర్ నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అప్పుల ఆంధ్రప్రదేశ్ గా మార్చేసి, సర్వనాశనం చేశారని,వ్యవస్థలను నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మళ్లీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ముందుకు వెళ్లాలంటే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ప్రజలు డబ్బులకు ప్రలోభ పడకుండా తెలుగుదేశం-జనసేన-బిజెపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి,యువత భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్ ఏ మస్తాన్, టిడిపి నాయకులు నాదెళ్ల విద్యాసాగర్,షంషీర్,నాగూర్ వలి,,పఠాన్ ఖాదర్ ఖాన్,టిఎన్టియుసి రాజారెడ్డి,ఐఎన్టీ వైశ్య బ్యాంకు రమణ,గిరీష్,పోతబోలు సుధాకర,ఇంతియాజ్,శంకర్,జీవి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నల్లారి కిషోర్‌ను ఆదరించి గెలిపించండి

టిడిపి నేత కుప్పం రవిచంద్ర రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: -ప్రజా సేవకులు, మంచి మనిషి ప్రజా సమస్యల పట్ల నిరంతర కృషివలుడు, జనం మెచ్చిన నేత, పీలేరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని పీలేరు నియోజకవర్గం ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్ర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సార్వత్రిక ఎన్నికలలో ప్రధానంగా వైయస్సీపీ టీడీపీ పార్టీలలో కేవీ పల్లి మండలంలో అత్యధికంగా టిడిపికి ఎక్కువగా ఓట్లు పోలయ్యాయని, ఈసారి జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో అంతకన్నా నాలుగింతల రెట్టింపు తమ మండలంలో టిడిపికి ఎక్కువగా ఓట్లు ఫోల్ అవుతాయని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే టిడిపి నేత జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన తొలి మేనిఫెస్టో తో వైఎస్‌పీకి వణుకు పుట్టుకుందని సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ప్రతి టిడిపి, జనసేన,భాజాప నాయకులు, కార్యకర్తలు, సంయు క్తంగా కలసి ప్రచారాన్ని నిర్వహించి టిడిపిని పీలేరు నియోజకవర్గంలో గెలిపించుటకు కృషి చేయాలని ఆయన తెలిపారు. నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఈసారి ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కుప్పం రవిచంద్ర రెడ్డి తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

టిడిపి నేత రాజారెడ్డిని చంపించింది కన్న కూతురే

అక్రమ సంబంధానికి అడ్డొస్తున్నాడనే హత్య

హత్య కేసులో నిందితులను అరెస్టు చూపించిన ట్రైని డిఎస్పీ ప్రశాంత్

విశాలాంధ్ర-మదనపల్లి :జిల్లాలో సంచలనం రేకెత్తించిన టిడిపి నేత బురకాయలకోట గ్రామ కమిటీ మాజీ అధ్యక్షులు రాజా రెడ్డిని హత్య చేయించింది అతని కూతురేనని పోలీసులు తేల్చేశారు. హత్య కేసులో నిందితులను సోమవారం సాయంత్రం అరెస్టు చేశారు. అరెస్టుకు సంబంధించి ట్రైనీ డిఎస్పి ప్రశాంత్, సీఐ మధు, ఎస్సై తిప్పేస్వామి కథనం మేరకు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా, తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మొలకలచెరువు మండలం, బురకాయలకోట పంచాయతీ, తుమ్మనగుట్ట రైల్వే స్టేషన్ సమీపంలోని కోళ్ల ఫారంలో నిద్రిస్తున్న టీడీపీ సీనియర్ నేత బురకాయలకోట టీడీపీ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాజా రెడ్డిని వారం రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేసిన విషయం పాఠ కులకు విధితమే. ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు మదనపల్లి డిఎస్పీ ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో లోతుగా దర్యాప్తు చేపట్టి, పక్కాగా అందిన టెక్నికల్ ఆధారాలతో నిందితు లను ఎట్టికేలకు గుర్తించారు. రాజారెడ్డిని హత్య చేసింది కుటుంబ సభ్యులేనని నిర్ధారణకు వచ్చారు. ఈ కేసులో అక్రమ సంబంధానికి తండ్రి అడ్డుగా ఉన్నాడని, ఆస్తిలో వాటా ఇవ్వలేదన్న కోపంతో కన్న కూతురు బ్రాహ్మణి తన ప్రియుడి అరుణ్ కుమార్ తో కలిసి అర్ధరాత్రి నిద్రపోతున్న తండ్రిని గడ్డపారతో తలపై మోదీ దారుణంగా హత్య చేయించినట్లు పట్టుబడిన నిందితులు నేరం అంగీకరించడం జరిగిందన్నారు. కాగా హత్యకు ఉపయోగించిన గడ్డపారను నిందితుడు రైల్వే స్టేషన్ దగ్గర బైక్ను పార్కు చేసిన ముళ్లపొదల్లో దాసిపెట్టడంతో ఆధీనం చేసుకుని, బ్రాహ్మణి వద్ద సెల్ ఫోన్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. టీడీపీ నేత రాజా రెడ్డిని హత్య చేసింది కన్న కూతురు బ్రాహ్మిని, పక్క గ్రామానికి చెందిన ఆమె ప్రియుడు అరుణ్ కుమార్ గా నిర్ధారించి అరెస్టు చేయడంతో ఉత్కంఠతకు తెరపడిందన్నారు.

ఎన్నికల సోదాలో బయటపడ్డ

31 కేజీల వెండి కాళ్ల పట్టీలు

విశాలాంధ్ర-పీలేరు: -పీలేరు మండలం దుర్గం వారి పల్లి టోల్ ప్లాజా వద్ద కర్నూల్ డిపో కు చెందిన ఆర్టీసీ బస్సులో రాత్రి 11 గంటలకు ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ సోదాలు నిర్వహించారు. అందులో బయటపడ్డ 31 కేజీల సిల్వర్ కాళ్ల పట్టీలు స్వాధీనం చేసుకున్న ఎలక్షన్ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు.ఇవి సేలం నుంచి కర్నూలు తరలించుచుండగా పట్టుబడ్డ సిల్వర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం జరిగింది.ఈ అధికారులు.మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న వైసిపి

విశాలాంధ్ర-పీలేరు: -పీలేరులో వైసిపి ప్రచారం దూసుకుపోతున్నది. వైసిపి నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి మరియు పీలేరు శాసనసభ్యులు జీవి. శ్రీనాథరెడ్డి ఆయన తనయుడు జివి. రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో పీలేరులో ఇంటింటికి వైసీపీ సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ వైసిపిని ఆదరించి మరో మారు వైసిపి అధికారంలో వచ్చే టట్లుగా చేయాలని ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మరింత చేరువయ్యే సంక్షేమ పథకాల మేనిఫెస్టోను విడుదల చేయనున్నారని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు అంతకంటే ఎక్కువగా వైసిపి ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల కాలంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందని అందుకే ప్రతి ఒక్కరు వైసిపి ఆదరించి గెలిపించాలని వారు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దండు జగన్మోహనరెడ్డి, ఎన్.వి. చలపతి, వైఎస్సార్సీపీ యువ నాయకులు సుంకర చక్రధర్ (చక్రి), వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి యూత్ పాల్గొన్నారు.

రాజంపేట అసెంబ్లీ టికెట్ బలిజలకు ఇవ్వాలి

విశాలాంధ్ర-కడప : రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ టికెట్ బలిజలకు ఇవ్వాలని ఒంటిమిట్ట మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నం కిరణ్ స్వామి అన్నారు. సోమవారం ఒంటిమిట్టలో అయన మీడియాతో మాట్లాడుతూ రాజంపేట దాదాపు ఆరు దశాబ్దాలుగా బలిజల స్థానం అని మధ్యలో కొన్నిసార్లు రాజకీయ సమీకరణాల వల్ల ఇతరులకు ఇచ్చారని లేకపోతె అప్పట్లో కాంగ్రెస్ కానీ తరువాత తెలుగుదేశం కానీ పోటాపోటీగా బలిజలకు టిక్కెట్లు కేటాయించారని అయన అన్నారు.ప్రస్తుతం రాయలసీమలో 52అసెంబ్లీ స్థానాలు ఉంటె వైసీపీ ఒక్క స్థానం కూడా బలిజలకు ఇవ్వలేదని, కనీసం తెలుగుదేశం పార్టీ అయినా బలిజలకు ఇవ్వాలని అయన కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో కోస్తా జిల్లాలతో సమానంగా బలిజలు ఉన్న రాయలసీమలో 52 స్థానాల్లో బలిజలకు ఇవ్వగలిగే స్థానం ఒక్క రాజంపేట మాత్రమే అని కిరణ్ స్వామి అన్నారు. కాబట్టి ఐదు సంవత్సరాలుగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసిపోయిన బత్యాల చెంగలరాయుడుకు రాజంపేట టికెట్ కేటాయిస్తే గెలుపు నల్లేరు పైన నడక అవుతుందని అన్నారు. ఒక్క రాజంపేట కాకుండా కోడూరు,తిరుపతిలో బలిజ సామాజికవర్గంలో బలమైన నాయకుడు బత్యాల చెంగలరాయుడు అని ఆయనకు రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా అవకాశం ఇస్తే దాని ప్రభావం కోడూరు, తిరుపతి టీడీపీ అభ్యర్థుల విజయాలపైనా ఉంటుందని అయన అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చేసిన సందర్భంగా రాజంపేట అభ్యర్థి విషయంలో పార్టీ అధిష్ఠానం త్వరగా నిర్ణయం తీసుకోవాలని కిరణ్ స్వామి కోరారు.

జగన్మోహన్ రెడ్డిని మళ్లీ సీఎంను చేయాలి..

విశాలాంధ్ర- కడప: వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడానికి కార్యకర్తలు, నాయకులు, గృహ సారథు లు, కన్వీనర్లు కృషి చేయాలని ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి అన్నారు. సోమ వారం సిద్ధవటం మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని కనకదుర్గ కళ్యాణ మండపంలో మేము సిద్ధం మా బూతు సిద్ధం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలో భాగంగా ఆరు వందల హామీలు మేనిఫెస్టోలో అమలుపరిచి నామమాత్రం గానే అమలుపరిచారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల వాగ్దానాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నూటికి నూరు శాతం చేసిన పార్టీ వైసీపీ పార్టీఏ అన్నారు. భారత దేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రంలో ఎన్ని సంక్షేమ పథకాలను అందించిన ముఖ్యమంత్రి ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డియే అన్నారు. నవరత్నాల పేరిట పేదల జీవితాల్లో వెలుగులు నింపాయన్నారు. మళ్లీ నవరత్నాల అందాలంటే వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్య మంత్రిని చేసే దిశగా అందరూ చూడాలన్నారు. అనంతరం గృహ సాథరులకు బూతు కన్వీనర్లకు మేము సిద్ధం,బూతు సిద్ధానికి సంబంధించి కిట్లను పంపిణీ చేశారు.వైఎస్ఆర్సిపి స్టేట్ మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి,గిడ్డంగుల శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి,జడ్పిటిసి శ్రీకాంత్ రెడ్డి, ఒంటిమిట్ట మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి,మండల కన్వీనర్ నీలకం ఠారెడ్డి,వైస్ ఎంపీపీ నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు,ఓబుల్ రెడ్డి, శివ నారాయణ, జానకి రామ య్య, లక్ష్మీనారాయణ రెడ్డి, నాగ మురళి, నరసింహారెడ్డి, మేకపాటి సుబ్బారెడ్డి, జెసిఎస్ కన్వీనర్లు గృహ సారథులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాథ శరణాలయానికి విరాళం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని సాయి పేట మహమ్మద్ దూర్ రసూల్ అల్లా అనాథ శరణాలయానికి 50వేల రూపాయలు విరాళాన్ని చాంద్ బి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ లయన్ పి. ఖాసీం ఖాన్ అందించారని అనాథ శరణాలయ సంస్థ నిర్వాహకులు సయ్యద్ అబ్దుల్ రెహమాన్ తెలిపారు. ఈ సందర్భంగా లయన్ ఖాసిం ఖాన్ మాట్లాడుతూ దేవుడు తమకు ఇచ్చిన దాంట్లో కొంత సేవా కార్యక్రమాలకు ఉపయోగించాలని ఇలానే ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి ఇటువంటి సంస్థలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లయన్ పి.షరీఫ్ ఖాన్ అనాథ శరణాలయం సభ్యులు పాల్గొన్నారు.

జెడ్పీ సీఈఓ, చైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : జిల్లా పరిషత్ నిర్మి స్తున్న కమర్షియల్ కాంప్లెక్స్ రూముల కేటాయింపులో, ఆఫీస్ రెన్యువేషన్లో, స్క్రాబ్ అమ్మకంలో, అన్నా క్యాంటీన్లను ప్రవేటు వ్యక్తులకు కట్టబెట్టడంలో ఏకపక్షంగా వ్యవహరించి జిల్లా పరిషత్ ఆదాయానికి గండికొట్టిన జడ్.పి సిఈఓ సుధాకర్‌రెడ్డి సస్పెండ్ చేయాలని, జడ్.పి చైర్మెన్ను బర్తరఫ్ చేయాలి అని సోమవారం స్థానిక కలెక్టరేట్లోని డిఆర్ఓకు వినతి పత్రం సమర్పించిన అంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయానికి కుడి వైపున నిర్మిస్తున్న కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ రూములు బహిరంగ వేలం పిలవకుండానే పై అంతస్తులో బీరం శ్రీధర్రెడ్డి విద్యాసంస్థలకు చెందిన బ్యానర్ కట్టడం జరిగింది. దీనిపై జడ్.పి సిఈఓ సుధాకర్రెడ్డిని అడుగగా కాంప్లెక్స్ పైభాగాన్ని బీరం శ్రీధర్రెడ్డి విద్యాసంస్థలకు కేటాయించడం జరిగిందని చెప్పడం జరిగింది. అదేంటి క్రింది రూములు బహిరంగ వేలం పిలవకుండా, పై అంతస్తు పూర్తి కాకుండా, బహిరంగ వేలం, టెండర్ పిలవకుండా ఒక విద్యాసంస్థకు ఏకపక్షంగా కేటాయిస్తారని ప్రశ్నించగా కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతుండగా బీరం విద్యాసంస్థల యాజమాన్యం వచ్చి తమను సంప్రదించిందని, తమకు పై అంతస్తు పూర్తిగా కేటాయిస్తే అందుకు తాము నిర్మాణానికి అవసరమయిన నిధులు ముందుగా చెల్లించడమే కాకుండా చదరపు అడుగకు 20రూపా యలు చెల్లిస్తామని చెప్పడంతో ఆర్అండ్ రేట్లతో పోల్చినప్పుడు ఇది ఎక్కువగా ఉండటంతో ఈ విషయాన్ని జిల్లా పరిషత్ చైర్మెన్ దృష్టికి తీసుకుపోయి స్టాండింగ్ కౌన్సిలో అమోదం తెలపడం జరిగిందని చెప్పారు. గతంలో ఎక్కడైనా స్థానిక సంస్థలయినా, ప్రభుత్వ సంస్థలయినా తాము చేపట్టిన కాంప్లెక్స్ బహిరంగ టెండర్/ వేలం ద్వారా ఎక్కువ ఆదాయాన్ని గడించడం జరుగుతుంది. కానీ జిల్లా పరిషత్ కాంప్లెక్స్ కేటాయింపులో ఈ విధానం అమలు చేయకుండా సిఈఓ, చైర్మెన్ యాజమాన్యంతో మిలాఖత్ అయి బహిరంగ వేలం వేయకుండా ఏకపక్షంగా కేటాయించి ఆదాయానికి గండికొట్టడం జరిగింది. వ్యాపార సముదాయంలో విద్యాసంస్థల ఏర్పాటు బద్రతకు, శాంతియుత వాతావరణం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడతారన్న ఆలోచన కూడా లేకుండా కేటాయించడం విచారకరం. జిల్లా పరిషత్ కార్యాలయం రెన్యువేషన్ పేరుతో కార్యాలయంలో ఉన్న విలువైన సామాగ్రిని అమ్ముకున్నట్లు ఆరోపనలు కూడా ఉన్నాయి. జిల్లా పరిషత్ క్వార్టర్స్ ఉన్న భారీ చెట్లను తొలగించి అక్కడ కూడా ఏకపక్షంగా హాస్పిటల్కు కేటాయిస్తున్నట్లు, కాదు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆరోపనలు ఉన్నాయి. ఒక వైపు ఆరోపనలు వస్తున్నప్పటికీ మరో వైపు అన్నా క్యాంటీన్ స్థానంలో ప్రవేటు హెరిటల్ ఏర్పాటు చేయడం అభియోగాలకు మరింత బలం చేకూరినట్లయ్యింది. కాంప్లెక్స్ నిర్మాణం, ఆఫీస్ రెన్యువేషన్ లో సిఈఓ బినామి టెండర్తో తానే పనులు చేస్తూ అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాడని అభియోగాలున్నాయి. ప్రభుత్వ నిభంధనలను పాటించకుండా, అభియోగా లను లెక్కచేయకుండా జిల్లా పరిషత్ ఆదాయాన్ని గండికొట్టి అధికారాన్ని అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడుతన్న సిఈఓను సస్పెండ్ చేసి, చైర్మెన్ ను బర్తరఫ్ చేయాలని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ వెంకట శివ, యం. వి సుబ్బారెడ్డి, వి గంగా సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ కుటుంబం ముస్లిం మైనారిటీల పక్షపాతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైయస్ కుటుంబం ముస్లిం మైనారిటీల పక్షపాతి అని గల్ఫ్ కువైట్ కన్వీనర్లు అన్నారు ఈ మేరకు ఫర్వాణీయ ప్రాంతంలో ఉన్న నౌషాద్ హెూటల్ లో వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ సభ్యులు షేక్ గఫార్, షా హుస్సేన్, రహమతు ల్లా, ఆబూతు రాబ్, అప్సర్ అలీ, మహబూబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి , స్టాక్ అధినేత హబీబ్ చెప్పాలి పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో కడప, రాజంపేట, కోడూరు, రాయచోటి ముస్లిం సోదరులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గల్ఫ్, కువైట్ కన్వీనర్లు ఇలియాస్ బి.హెచ్, ముమ్మడి బాలిరెడ్డి మాట్లాడుతూ మైనారిటీ ముస్లిం సోదరులకు ఏదైనా మంచి జరిగింది అంటే ఇద్దరే ఇద్దరు మహా నేత దివంగత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి వై.యస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2014 తెలుగుదేశం ప్రభుత్వంలో నాలుగున్నర సం:లుగా పైగా మైనారిటీ ముస్లింలకు మంత్రివర్గంలో స్థానం లేని రాష్ట్రంలో ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మన ముఖ్యమంత్రి మంత్రి వర్గంలో కడప ఎస్. బి. అంజాద్ బాషా ను ఏకంగా ఉప ముఖ్యమంత్రి చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దని శాసనమండలిలో రాయచోటికి చెందిన మహిళ జకియా ఖానం గారిని డిప్యూటీ చైర్మన్ గా నియమించిన ఘనత వై.యస్. జగన్మోహన్ రెడ్డి దని అన్నారు .ఈ కార్యక్రమంలో గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, గల్ఫ్ సలహాదారులు యం. వి. నరసారెడ్డి, నాయని మహేష్ రెడ్డి, గల్ఫ్ కొర్ కమిటీ సభ్యులు షేక్ ఫయాజ్, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కువైట్ కో కన్వీనర్ మర్రి కళ్యాణ్, గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్. లక్ష్మి ప్రసాద్, గోవిందు రాజు, అన్నాజీ వెంకట కృష్ణ, ఎక్సిక్యూటివ్ సభ్యులు పులపత్తూరు సురేష్ రెడ్డి, సయ్యద్ సలీం, ఎస్. తరుణ్ రెడ్డి, సయ్యద్ సజ్జాద్, సయ్యద్ ఇమ్రాన్, పోలి గంగిరెడ్డి, యం. కిషోర్ కువైట్ సలహాదారులు ఆరవ సుబ్బారెడ్డి, షేక్ నాసర్, కొర్ కమిటీ సభ్యులు షేక్ సబ్దర్, షేక్ యాసిన్ బాషా, జిలాని బాషా, షేక్ ఇస్మాయిల్, షేక్ ముస్తఫా,యదువంశీ వృక్షం కువైట్ కమిటీ సభ్యులు ,సుదర్శన్ రెడ్డి భారీ ఎత్తున ముస్లింలు సోదరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘన

ఇద్దరిపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు: జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఎన్నికల ప్రవర్తన నియమా వళిని ఉల్లంఘించిన ఇరువురిపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ఎన్నికలు - 2024కు సంబంధించి కేంద్ర ఎన్నికల కమీషన్ ఈ నెల 16న షెడ్యూలు ప్రకటించిన నాటి నుండి.. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎం.సి.సి.) అమలుపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కాగా ఆదివారం ప్రొద్దుటూరు నియోజకవర్గం (132) పరిధిలోని ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో.. ఆదివారం దూదేకుల సంఘం తరపున మహిళలకు చీరెల పంపిణీ కార్యక్రమం జరిగిందని.. ఆ కార్యక్రమం నిర్వహించుకునేందుకు ఎలాంటి అనుమతులు లేకపోవడం.. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన చర్యగా సోమవారం ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలలో వార్త ప్రచురితమైందన్నారు.

ఈ విషయంపై జిల్లా ఎన్నికల అధికార యంత్రాంగం సీరియస్ గా స్పందించి విచారించడం జరిగిందన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి చీరెల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన పగిడాల దస్తగిరి, సి.నాగూర్ లపై.. ప్రొద్దుటూరు మున్సి పల్ కమిషనర్, ఆర్.ఓ.ల ఫిర్యాదుల మేరకు.. టు టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమాలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోక తప్పదని.. ఎన్నికల విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహ రిస్తే ఉపేక్షించేది లేదని ఈ సందర్భం గా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గాలివీడు వారపు సంతలు వేలం రూ.44.76 లక్షలు ఖరారు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని కూరగాయల సంత, జీవాలసంత , దినసరి బస్టాండు గేటు వేలం పాటలు శనివారం పూర్తయ్యాయి. రాయచోటి డివిజన్ డీఎల్పీఓ పార్వతి, ఈఓపియర్డి, పంచాయితి కార్యదర్శి, సర్పంచ్ లక్ష్మీదేవమ్మల ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా కూరగాయల సంత రూ.13,51,000, జీవాల సంత రూ.24,30,000 బస్టాండు గేటు దినసరి రూ.6,95,000 లకు గుత్తేదారులు దక్కించుకున్నాడు. గతేడాది కంటే ఈ సంవత్సరం రూ.10 లక్షలు తగ్గిపోవడం పట్టణ ప్రజలను నిరాశపరిచింది. 1 ఎప్రిల్ 2024 నుంచి 18మార్చి 2025 వరకు కొనసాగనుందని పంచాయతీ సెక్రటరీ సురేష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రవుంలో గ్రాము పంచాయతీ కార్యవర్గ సభ్యులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కొరముట్ల



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర మాజీ మంత్రి కొండూరు ప్రభావతమ్మను రైల్వే కోడూరు ఎమ్మె ల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కలిశారు. రాష్ట ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇడుపుల పాయలో కొరముట్ల శ్రీనివాసుల ను ఎమ్మె ల్యే అభ్యర్థిగా ప్రకటించిన తరువాత సోమ వారం పెనగలూరు మండలంలోని ప్రభావ తమ్మ స్వగ్రామం కొండూరు లోని స్వగృహా నికి ఎమ్మెల్యే వెళ్లి ఆప్యాయంగా పలకరించారు. 2024లో మే నెలలో జరగబోయే సార్వత్రిక కురుక్షేత్ర సంగ్రామ అసెంబ్లీ ఎన్నికలలో విజయానికి అపార అనుభవం ఉన్న మీలాంటి సీనియర్ నాయకుల సూచనలు సలహాలు ముఖ్యమని కోరారు.

సజావుగా పది పరీక్షలు

17 మంది విద్యార్థులు గైర్హాజరు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల ప్రాంతంలో సోమవారం ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు సజావుగా జరిగాయి. ఫ్లయింగ్‌స్క్వాడ్ కృష్ణప్ప, మాధవీలతతో పాటు మండల విద్యాశాఖాధికారి శివ ప్రసాద్ పరీక్షా కేంద్రాలను సందర్శిం చారు. ఎలాంటి అక్రమాలకు ఆస్కారం లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. సి కేటగిరీలోని చిలమకూరు పాఠశాల కేంద్రం వద్ద అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎంఈవో శివప్రసాద్ తెలిపారు. మొదటిరోజు పరీక్షలకు రెగ్యులర్ విద్యార్థులు 818 మంది, ప్రైవేటు విద్యార్థులు 37 మంది హాజరుకావాల్సి ఉండగా రెగ్యులర్ విద్యార్థులు ఒకరు ప్రైవేటు విద్యార్థులు 16 మంది గైర్హాజరైనట్లు ఆయన వివరించారు.

ముస్లింల సమస్యలను పరిష్కరిస్తా

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట ముస్లింల సమస్య లను వైఎస్ఆర్సి పి పార్టీ పెద్దల సహకారంతో పరిష్కరిస్తానని అన్నమయ్య జిల్లా వైఎస్ఆర్సిపి జాయింట్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ బాషా హామీ ఇచ్చారు. సోమవారం జానీ భాషా పురం లోని ముస్లిం యువకులు షేక్ జానీ భాష ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వైయస్సార్సీపి అన్నమయ్య జిల్లా జాయింట్ సెక్రెటరీగా సయ్యద్ గౌస్ బాషాను పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియమించడం పట్ల జానీబాషా పురం ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు గౌస్ భాషను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట ముస్లిం నాయకులు నాయ తుల్లా, ముజఫర్ అహ్మద్, రెస్పెక్ట్ మౌలానా, షేక్ ఖదీర్, పఠాన్ మో సిన్ ఖాన్ పాల్గొన్నారు.

ఎస్టి కాలనీవాసులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి:సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గం చిట్వేల్ మండలంలోని సిద్ధారెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మల్లాలమ్మ ఎస్టీ కాలనీ వాసులకు త్రాగునీటి సౌకర్యం కల్పించి ఆదుకోవాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ చిట్వేల్ మండల కార్యదర్శి కేశం ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీలో క్షేత్రస్థాయికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీలలో సమస్యలు పరిష్కారానికి నోచుకోక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారన్నారు. సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకుపోయిన పరిష్కారానికి నోచుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిలో త్రాగునీటికి కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎస్టీ కాలనీలలో త్రాగునీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించని పక్షంలో ఎస్సీ ఎస్టీ బీసీ కాలనీ వాసులకు అండగా నిలబడి ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సి నాగమణి, ఏ మాధవి, రేవతి, రాధ, గంగయ్య పాల్గొన్నారు.

కర్షకులకు గుండెకోత !

అప్రకటిత కోతలు- ఎండుతున్న పంటలు
ఆరు గంటలు దాటని ఉచిత విద్యుత్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : విద్యుత్ కోతలు మొదలయ్యాయి. ప్రధానంగా వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్‌లో కోతలు అధికమయ్యాయని కర్షకులు గగ్గోలు పెడుతున్నారు. వ్యవసాయానికి రోజూ పగటివేళల్లో 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాల్సి ఉండగా పగలు 4 గంటలు, రాత్రి 3 గంటలు సరఫరా చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన వ్యవసాయానికి ఇచ్చే విద్యుత్‌లో రోజుకు అధికారికంగా రెండు గంటలు కోతలు పెడుతూ అనధికారికంగా మరో గంట విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా విద్యుత్ నియంత్రణ కారణంగా కీలకదశలో ఉన్న పంటలకు సరిపడా నీరు అందక ఎండుతున్నాయి. ఈ పరిస్థితి మండల పరిధిలోని హనుమనగుత్తి గ్రామ పంచాయతీ పరిధిలో అధికంగా ఉందని రైతులు వాపోతున్నారు. రూ.లక్షల విలువైన పంట దిగుబ డులను కోల్పోవాల్సి వస్తోం దని రైతులు వాపోతున్నారు. బోరు బావుల కింద రైతులు పంటలను సాగుచేసి ఉన్నారు. వ్యవసాయ మోటార్లకు ఇచ్చే విద్యుత్ విషయంలో అధికారులు సరైన వేళలు పాటించడం లేదని రైతులు ఆరోపిస్తు న్నారు. రాత్రి పూట విడతల వారీగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని మధ్యలో రెండు మూడు సార్లు అంతరాయంతో ఇస్తున్నారని దీంతో నీరు కాలువల్లోనే ఇంకిపోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు రైతుల వాస్తవ ఇబ్బందులను క్షేత్రస్థాయిలో గుర్తించి నిబంధనల మేరకు విడతల వారీగా కాకుండా ప్రతిరోజూ ఒకే సమయంలో విద్యుత్ సరఫరా చేసి బోరుబావుల కింద సాగులో ఉన్న పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

జాతీయ స్థాయి ఉత్తమ పాఠశాల అవార్డు అందుకున్న నందకిషోర్ గౌడ్

విశాలాంధ్ర-రాజంపేట : ఎన్ఐఎస్ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన బోలో ఇంగ్లీష్ కోర్స్ ప్రాజెక్ట్ లో తమ పాఠశాల జాతీయస్థాయి ఉత్తమ పాఠశాలగా అవార్డు అందుకున్నదని పాఠశాల కరస్పాండెంట్ నందకిషోర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశా రు. విద్యార్థు లలో ఆంగ్లం పట్ల పట్టు సాధించడానికి ఎమ్మెల్సీ రామ చంద్ర రెడ్డి కృషితో దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులకు జూమ్ తరగతుల ద్వారా శిక్షణ అందించి విద్యార్థులకు ఆంగ్లంలో శిక్షణ ఇచ్చి మెలుకువలు నేర్పడం జరిగిందని, ఇందులో భాగంగా నిర్వహించిన ఆన్లైన్ పరీక్షలలో గత ఏడాది తమ పాఠశాల రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించి, అదే ఉత్సాహంతో ఉపాధ్యాయుల కృషి ఫలితంగా నేడు జాతీయస్థాయిలో ఉత్తమ పాఠశాలగా ఎంపికవ్వడం జరిగిందని అన్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సమావేశం లో ఎన్ఐ ఎస్ ఏ అధ్యక్షులు కుల భూషణ్ శర్మ మరియు బోలో ఇంగ్లీష్ చైర్మన్ అమిత్ చేతుల మీదుగా తాను అవార్డు అందుకోవడం జరిగిం దని, తమ ఉపాధ్యాయ బృందంతోపాటు ప్రత్యేకించి ఉపాధ్యాయు రాలు సుజిని కృషి ఫలితంగా ఈ అవార్డు రావడం జరిగిందని అన్నారు. తమ పాఠశాలలో విద్యార్థులకు పోటీ పరీక్షల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, నేటి పరిస్థితుల కనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యార్థులకు తర్ఫీదునిస్తూ ప్రోత్సహించడం జరుగుతుందని వివరించారు. తమ పాఠశాలకు ఉత్తమ అవార్డు రావడానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పరిశోధన అభిరుచి అణువనువునా నింపుకోవాలి

విశాలాంధ్ర-కడప వైవీయూ : పరిశోధనా అభిరుచి గల స్కాలర్లే సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణ లు చేయగలరని యోగివేమన విశ్వవిద్యాలయం, ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ పేర్కొన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ శాఖ ఆధ్వర్యంలో 'సామాజిక శాస్త్ర పరిశోధకుల కోసం పరిశోధనా పద్ధతి, డేటా విశ్లేషణ అనే అంశంపై సోమవారం ఆర్ట్స్ బ్లాక్‌లోని సమావేశ మందిరంలో అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఎకనామిక్స్ శాఖ విభాగాధిపతి ఆచార్య అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఉపకుల పతి ఆచార్య చింతా సుధాకర్ హాజరై మాట్లాడారు. స్కాలర్లు యాంత్రికంగా కాకుండా ఒక నిబద్ధతతో పరి శోధనలు సాగించాలన్నారు. అలా చేసినప్పుడే ఉత్తమ ఆవిష్కరణలతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దన్నారు. పరి శోధన పత్రాలు ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురితం కావాలన్నారు. కేవలం డిగ్రీ కోసం పీహెచ్డీలు చేయవద్దని సూచించారు. గైడుకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి మార్గదర్శకాలను పాటిస్తూ ఉత్తమ పరిశోధన గ్రంథాలు తీసుకురావాల న్నారు. ఇదే ఇచ్చే గురుదక్షిణ అన్నారు. కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ మీ శాఖలు బలోపేతం కావాలంటే స్కాలర్ల పాత్ర కీలకమన్నారు. ఉత్తమ పరిశోధకులు డిపార్ట్మెంట్లకు వెన్నుముక అన్నారు. పరిశోధన పైనే దృష్టి సారించాలని సూచించారు. ఎకనామిక్స్ శాఖ విభాగాధిపతి ఆచార్య ఎం. అనిత మాట్లాడుతూ శాఖలో జరుగుతున్న పరిశో ధనల గురించి వివరించారు. బెంగళూరు సెంటర్ ఫర్ ఎకనామిక్ స్టడీస్ అండ్ పాలసీ (సి.ఇ.ఎస్.పి) ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోషల్ అండ్ ఎకనామిక్ చేంజ్ ప్రొఫెసర్, డీన్ కృష్ణ రాజ్ "సామాజిక శాస్త్ర పరిశోధకుల కోసం పరిశోధనా పద్ధతి, డేటా విశ్లేషణ" విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. సుదర్శన్ రెడ్డి, డా. ఎన్ గణేష్ నాయక్, అధ్యాపకులు డా. ఎస్ రవి, డా. ఎస్ఎస్ మహాలక్ష్మి, డా. బి బాలాజీ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

..సౌకర్యాలు పక్కాగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) ఆ పోలింగ్ కేంద్రం నెంబరు పెయింటింగ్ చేయించాల న్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర -కమలాపురం : నగరంలోని అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం కడప జిల్లా కలెక్టర్ విజయ్ కుమార్ రాజు జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్‌లు సాంగ్ రూమును పరిశీలించారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని ఎన్నికలకు సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జేసి గణేష్ కుమార్, అదునపు డీఎస్పీ తహసిల్దార్ సుబ్రహ్మణ్యం వలయ అధికారి సీఐ రామ కృష్ణారెడ్డి ఎన్నికల సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామపంచాయతీ పరిధిలో చిన్న పులివీడు పెద్దపులివీడు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి యువ నాయకుడు ఆదిత్య రెడ్డి మరియు సందీప్ రెడ్డి అమెరికన్ ఫుట్బాల్ ఇండియన్ కెప్టెన్ మరియు బద్వేల్ ఎన్నికల పరిశీలకులు నిమ్మకాయల సుధాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు సి భాష చెన్ను రాజశేఖర్ జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ సర్పంచ్ రఘునాథ్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటరెడ్డి రమణారెడ్డి టేకూరు సర్పంచ్ మస్తాన్ బాబు ఖాదర్ భాష సాయి గురువిరెడ్డి డాక్టర్ బాబు కృష్ణారెడ్డి జెకె బడే సాబ్ బాలయ్య ఖాజావలి గొడుగు మాబు మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

.. రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి) కింద జమా చేయడం, అన్నదాత పథకం క్రింద రైతులకు సంవత్సరానికి రూ.20 వేల రైతుల ఖాతాలకు జమచేయడం జరుగుతుంది అని పథకాలు వివరించారు. పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయా గ్రామానికి చెందిన ప్రజలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి అధ్యక్షతన పార్టీ కండవాను కప్పి గౌరవంగా పార్టీలోకి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి. నగర అధ్యక్షుడు దివాకర్ రెడ్డి జిల్లా మైనార్టీ నాయకుడు ఖాదర్ బాషా వాణిజ్య విభాగ నాయకుడు ప్రభాకర్ రెడ్డి ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ జంపాల నరసింహారెడ్డి రైతు నిజగవర్గ అధ్యక్షులు చాపాడు ప్రభాకర్ రెడ్డి కాపు నియోజకవర్గం ప్రచార నాయకుడు దాది రామయ్య తెలుగు యువత అధ్యక్షుడు. పుత్తా ఎల్లారెడ్డి కంకర సుబ్బారెడ్డి నబి రెడ్డి కరీం బీసీ యాదవ్ ఎస్సీ ఉపాధ్యక్షుడు మేరియన్ ప్రసాద్ ఫక్రుద్దీన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్థ రాత్రి రక్తదానం చేస్తున్న రాయచోటి రక్తదాతలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఆదివారం అర్ధరాత్రి 1 గంటల సమయంలో అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో పట్టణానికి చెందిన సుమియా అనే గర్భిణీ రక్తహీనతతో బాధపడుతున్నడంతో వారికి అత్యవసరంగా రక్తం రక్తనిధి కేంద్రాలలో లభించకపోవడంతో రిఫాజ్ అనే యువకులు పవిత్ర రంజాన్ మాసములో ఉపవాసం ఉండి కూడా స్వచ్ఛందగా రక్తదానం చెయ్యడానికి ముందుకు రావడం అభినందనీయము అని ప్రముఖ సంఘా సేవకులు డాక్టర్ సయ్యద్ మైనుద్దీన్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో నేటికీ రక్తదానం చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, బలహీనంగా అవుతామనే అపోహలు ఉన్నాయని,రక్తదానం చేయడం వల్ల గుండె సంబంధిత వ్యాధులు,క్యాన్సర్ కొలెస్ట్రాల్ వంటివి వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని ఎన్నో సర్వేల ద్వారా తెలిసిందని,ప్రతి ఒక్కరూ రక్తదానకి ముందుకు రావాలని రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని అన్నారు. రక్తదానం చేసిన రక్తదాతకు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అబూజర్, సమీర్,ఆబిద్, నవాజ్,శాహీల్, షాబుద్దీన్, రజివుల్లా మరియు రక్తనిది సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపుదాం

రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: చిన్నమండెం మండలంలోని దిగువగుట్టువీడు గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయచోటి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరిత రెడ్డి మరియు మండిపల్లి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ అవినీతి ప్రభుత్వాన్ని సాధనంపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు సహజ వనరులను సహితం ఆదాయ వనరుగా మార్చుకొని ప్రతి వ్యవస్థలోనూ ప్రభుత్వం కమీషన్లతో ప్రజలను దోచుకుంటుందని ఆమె విమర్శించారు ప్రభుత్వ కార్యాలయాలను సైతం తనకాకు పెట్టి అప్పులు తెచ్చుకున్న ఈ ప్రభుత్వన్ని సాగనంపకపోతే మన పిల్లల భవిష్యత్ మరియు రాష్ట్ర భవిష్యత్ అంధకారంలో పడుతుందని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు వైసిపి ప్రభుత్వం విధ్వంసం పై ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రానున్న ఎన్నికల్లో టిడిపి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

స్వేచ్ఛగా, నిర్భయంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే పోలీసుల కవాతు

- ప్రశాంత ఎన్నికలే లక్ష్యం- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, జిల్లా ఎస్పీ బి క్రిష్ణా రావు.

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ బి.క్రిష్ణారావులు అభిప్రాయ పడ్డారు. సోమవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన రాయచోటిలోని ప్రధాన రహదారులపై కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా కలెక్టర్, ఎస్పీలు పోలీసుల కవాతు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజలలో భరోసా కల్పించి, అల్లర్లు జరగకుండా, శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించేలా శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్ర సాయుధ బలగాల పోలీసులతో కవాతు నిర్వహించామన్నారు. ప్రజలకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును వినియోగించుకోవడానికి నిర్భయముగా భయం, పక్షపాతాలు లేకుండా ఉండేందుకు పోలీసులు ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటారని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఎన్నికల వేల ప్రజలు ఎటువంటి అపోహలకు గురి కావద్దని, ప్రతి ఒక్కరికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత పోలీసులదేనని తెలియజేశారు. నిర్భయంగా ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని కొరారు. ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా అందరూ సహకరించాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకునేలా జిల్లా పోలీసు యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందని ఎస్పీ బి.క్రిష్ణారావు తెలిపారు. అంతక ముందుగా జిల్లా అడిషనల్ ఎస్పీ వి బి రాజ్ కమల్, ప్రత్యేక సాయిదళంతో రాయచోటి డిఎస్పి ఎస్ మహబాషా, రాయచోటి పట్టణ, రూరల్ సి.ఐలు, కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ కవాతు రాయచోటి టౌన్ లోని శివాలయం సర్కిల్ నుండి ప్రారంభమై మదనపల్లి రోడ్డు, కొత్తపేట, జగదాంబ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, పాత రాయచోటి, మార్కెట్, గాంధీ బజార్, టానా, రవి హోల్, రాజులు కాలనీ , కొత్తపల్లి , మాస పేట ఏరియాల మీదుగా సాగింది. ఈ కవాతు ప్రజలను పెద్ద ఎత్తున ఆకట్టుకుంది.

వేసవిలో దాహార్తిని తీర్చడం అభినందనీయం

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత వేసవిని దృష్టిలో వుంచుకొని దాహార్తిని తీర్చడం కోసం చలి వేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినంద నీయం అని ప్రముఖ వైద్యులు డాక్టర్ బాయారెడ్డి పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అఫ్ రాయచోటి టౌన్ అధ్యరంలో వాసవి ప్యూరి ఫైడ్ డ్రింకింగ్ వాటర్ వారి దాతృత్వంతో పట్టణంలోని యస్ఎన్ కాలనీలోని చెక్ పోస్ట్ దగ్గర ఉన్న శ్రీ సాయినాథ్ మెన్స్ వేర్ దగ్గర నరేంద్ర కుమార్ శెట్టి ఆర్థిక సౌజన్యంతో చలి వేంద్రం ఏర్పాటు చేశారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బయారెడ్డి మాట్లాడుతూ వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ప్రతి ఒక్కరూ 5 నుంచి 6 లీటర్లు మంచి నీరు త్రాగాలన్నారు. అలాగే వడదెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు షేక్ మహమ్మద్, నాగార్జునాచారి మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకొని పట్టణంలో పలు చోట్ల సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలను దాతల సహకారంతో నిర్వహిస్తామని తెలియజేశారు.నీ కార్యక్రమంలో దాత నరేంద్ర కుమార్ శెట్టి, , కోశాధికారి హరీష్ చంద్ర, క్లబ్ సభ్యులు చాన్ బాషా, వెంకటరామిరెడ్డి, శివా రెడ్డి, వెంకట చలపతి, భాను, అనిల్ శెట్టి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌కు పట్టిష్టమైన నిఘా ఉండాలి

- ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:ఈవీఎంలు భద్రపరిచిన గోడౌన్ వద్ద 24-7 ప్రకారం నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో ఉన్న ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్, ఎస్పీ కృష్ణారావు,లు వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాకు మొత్తం 4893 బియులు, 4220 సియూలు, 4847 వివి ప్యాట్ లు వచ్చాయని వీటన్నిటిని ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తనిఖీ చేయడం జరుగుతోందన్నారు. అనంతరం వివిధ అంశాలలో రాజకీయ పార్టీ ప్రతినిధులు అడిగిన సందేహాలకు కలెక్టర్ సమాధానం ఇచ్చారు. ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలు చాలా పకడ్బందీగా ఉండాలని గోడౌన్ లోపల బయట సీసీ కెమెరాల నిఘా నిరంతరాయంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ కు సంబంధించిన రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓ రంగస్వామి, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.శెట్టి, , కోశాధికారి హరీష్ చంద్ర, క్లబ్ సభ్యులు చాన్ బాషా, వెంకటరామిరెడ్డి, శివా రెడ్డి, వెంకట చలపతి, భాను, అనిల్ శెట్టి, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల రక్తనిధి కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. వైసీపీ విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శిగా వెన్నపూస రామలక్ష్మణ్‌రెడ్డి నియమితులైన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. రాముతో పాటు మరికొంత మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతలను రక్తనిధి మెడికల్ అధికారి రేవతి అభినందించారు. కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి యాగంటి రాఘవేంద్రారెడ్డి, మణికంఠ, మోహన్‌రెడ్డి, పవన్, మస్తాన్, జయతేజారెడ్డి, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు ఎమ్ రాజు, పట్టణ అధ్యక్షుడు మహ్మద రఫి, రక్తనిధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సముచితస్థానం

విశాలాంధ్ర-పులివెందుల: ముఖ్యమంత్రి జగన్ పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం లభించిందని, అందుకు జగన్‌కు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు వైసీపీ ఎస్సీ ప్రధాన కార్యదర్శి బొగ్గిటి డేనియల్‌బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు సంబంధించి వైసీపీ తరుపున ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులలో ఎస్సీ ఎస్టీ బీసీ అభ్యర్థులను ఎక్కువ మందికి ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్ సామాజిక న్యాయం పాటించారన్నారు. ఎక్కువశాతం ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలను కేటాయించడం సంతోషంగా ఉందన్నారు. బిజెపి, టిడిపి, జనసేన కూటమి పార్టీలు సామాజిక న్యాయం పాటించినట్లు దాఖలాలు లేవన్నారు. ఇంతకంటే ఎక్కువ సీట్లు కేటాయించే దమ్ము, ధైర్యం కూటమి నాయకులకు ఉందా అంటూ సవాల్ విసిరారు. మే నెలలో జరుగబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు ఘన విజయం సాధించి జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఆయన కోరారు.

షాజహాన్ బాషా గెలుపుకు కృషి చేస్తాం

వైసిపి ఎంపీటీసీ బెల్లే హరిత రెడ్డి ప్రసాద్

విశాలాంధ్ర -మదనపల్లి: ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ భాష గెలుపునకు కృషి చేస్తానని అధికార పార్టీ ఎంపిటిసి బెల్లే హరిత రెడ్డి ప్రసాద్ అన్నారు. సోమవారం కుంవంకలోని ఎంపిటిసి నివాసానికి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్ ఏ మస్తాన్, తదితరులు కలిశారు. షాజహాన్ బాషాకు బెల్లే హరిత రెడ్డి ప్రసాద్ పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. శాలువా తో సత్కరించారు. అనంతరం రెడ్డి ప్రసాద్ ను షాజహాన్ బాషా టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. త్వరలోనే పార్టీ తీర్థం పుచ్చుకొని ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా గెలుపునకు నిస్వార్థంగా పనిచేస్తానని రెడ్డి ప్రసాద్ హామీ ఇచ్చారు..

వైసీపీలోకి చేరిన టిడిపి కుటుంబాలు

సాదరంగా ఆహ్వానించిన వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్

విశాలాంధ్ర -మదనపల్లె : మండలంలోని కొత్త ఇండ్లు పంచాయతీ కన్వీనర్ హబీబ్ ఆధ్వర్యంలో ఆది వారం రాత్రి మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ సమక్షంలో దాదాపు 50 కుటుంబాలు టిడిపి నుండి వైసీపీ పార్టీలో చేరాయి. వారందరికీ నిస్సార్ అహ్మద్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలందరూ ఆనందంగా జీవిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తూ,సంక్షేమ పథకాల లబ్ధిని అర్హులందరికీ చేకూరుస్తు న్నారన్నారు. ఆయన పరిపాలన విధానం పట్ల ప్రతిపక్ష పార్టీల నాయకులు,కార్యకర్తలు వైసీపీలో చేరుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే సత్తా లేకనే చంద్రబాబు నాయుడు జనసేన, బిజెపితో పొత్తుపెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. మరోసారి ముఖ్య మంత్రిగా జగన్,ఎంపీగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని,ఎమ్మెల్యేగా తనను గెలిపిం చాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి,యువనాయకులు ఇర్ఫాన్,యూనస్,కౌన్సిలర్ రఫీ,కొత్తపల్లి కన్వీనర్ మహేష్ బాబు,ఈశ్వరమ్మ కాలనీ ఎంపీటీసీ బసిరి,ఎంపీటీసీలు రెడ్డెమ్మ,బషీరున్నీషా,వైసిపి యువ నాయకులు రాటకొండ నవీన్, బాబాజాన్, రజక హరి,కిజర్ ఖాన్,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తేదేపా గెలవాలి:పుట్టా

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: రాష్ట్రం అభివృద్ధి చెందాలన్న, నియోజకవర్గంలో ఉన్న ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్న తెలుగుదేశం పార్టీని గెలిపించాలని, ఉమ్మడి కూటమితో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని, ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీని గెలిపించేందుకు కృషి చేయాలని మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని పాతూరు, కొత్తూరు, వీరభద్రాపురంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి కావాలని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఎనలేని కృషి చేస్తున్నారని, అభివృద్ధి కావాలంటే టీడీపీ గెలవాలని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, మేలో జరగబోయే ఎన్నికలలో సైకిల్ గుర్తు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. తన సొంత మండలం అయిన బ్రహ్మంగారి మఠాన్ని సొంత నిధులతో అభివృద్ధి చేయడం జరిగిందని, ఎమ్మెల్యేగా గెలిస్తే బ్రహ్మంగారి మఠాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బి.మఠం టీడీపీ మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్లటూరు శివారెడ్డి, పూజ శివయ్యయాదవ్, పార్టీ లీగర్ అడ్వకేటర్ పట్టాభి నాయుడు, సీనియర్‌నాయకులు జయరామ్ నాయుడు, నర్సింహులు గౌడ్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

నరసింహప్రసాద్‌కు టికెట్ ఇవ్వాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : తెలుగుదేశంపార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు పంతగాని నరసింహప్రసాద్ కు 127 రైల్వేకోడూరు ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు కూని చంద్రయ్య ఆధ్వర్యంలో సోమవారం శ్రీ భుజంగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ గత ఎన్నికలలో వివిధ రాజకీయ పార్టీల ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చి ఓడిపోయినా నిరాశ నిస్పృహలకు గురి కాకుండా తెలుగుదేశంపార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా నిలబడి న్యాయం చేసి అందరి మన్ననలు పొందారన్నారు. తెలుగుదేశంపార్టీ మరుగున పడిపోకుండా పూర్వవైభవం కోసం అహర్నిశలు కష్టపడి పని చేసిన నరసింహప్రసాద్ కు టికెట్ ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేశారన్నారు. ఇలాంటి వారికి తెలుగుదేశంపార్టీ అధిష్టాన వర్గం ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చి రైల్వే కోడూరు అసెంబ్లీ టికెట్ ఇచ్చి పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయిన పంతగాని నరసింహ ప్రసాద్‌కు టికెట్ ఇవ్వాలని నియోజకవర్గ ప్రజలందరూ కోరుకుంటున్నారన్నారు. పంతగాని నరసింహప్రసాద్‌కు రైల్వే కోడూరు అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని దళిత నాయకులు కూని చంద్రయ్య, సిగిరిపాటి శంకరయ్య, బీదం ప్రవీణ్ కుమార్, నొసిన హరి తదితరులు శివాలయంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు.

ప్రజాగళం ఘనవిజయం... కూటమిదే అధికారం:టిడిపి

వైసిపి అవినీతి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం

విశాలాంధ్ర -రాజంపేట: వైకాపా అవినీతి అరాచక ప్రభు త్వాన్ని గద్దె దించేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని,వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సర్వనాశనం అయిందని పార్లమెంట్ క్యాంపు కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు తెలియజేశారు. ఈసందర్భంగా కొవ్వూరు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ వైయస్సార్సీపి, కాంగ్రెస్ పార్టీలో వేరు కాదని,రెండు పార్టీలు ఒకే కుటుంబానికి చెందిన వాని వైసీపీ ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని జగన్ ప్రభుత్వాన్ని అధికారం నుంచి దింపాలని,వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వైకాపా మంత్రులు అభివృద్ధిలో కాకుండా అవినీతిలో పోటీపడుతున్నారని, వైకాపా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వారికి అర్థమైంది అన్నారు. అదేవిధంగా రాజంపేట మండల పార్టీ అధ్యక్షులు గన్నేసుబ్బ నరసయ్య నాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహ కారంతో తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును 72% పూర్తి చేసిందని,2019 అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం పూర్తిగా పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని వైయస్సార్సీపి హయాంలో రాష్ట్రంలోని ప్రాజెక్టులు అన్ని అధ్వానంగా మారాయన్నారు. కలెక్టరేట్ కార్యాలయాలు,రైతు బజార్ భవనాలు, ప్రభుత్వ కళాశాలలతో సహా అనేక ప్రభుత్వ ఆస్తులను వైసీపీ ప్రభుత్వం తనకా పెట్టిందని ఇరువురు నాయకులు విమర్శించారు. రాబోయే ఎన్నికలలో తెదేపా, జనసేన, భాజాపా కూటమిదే విజయమని కేంద్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్ సతీష్ కుమార్ రాజు,టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ అధ్యక్షులు పోలి శివకుమార్ నియోజకవర్గ యువ నాయకులు పరుశురాం నాయుడు, సూర్యనారాయణ రాజు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

అఖండ మెజారిటీ గెలుపే లక్ష్యంగా అడుగులు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించి రాజంపేట నియోజకవర్గంలో అఖండ మెజారిటీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని టిడిపి నాయకులు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయకులు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) ఆదేశానుసారం సోమవారం కడప జిల్లా ఒంటిమిట్ట నందు టిడిపి సీనియర్ నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి బలమైన అభ్యర్థి లేరని వైసిపి నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని, నియోజకవర్గంలోని ఆరు మండలాలలోనూ పార్టీని ఒంటిచేత్తో గెలిపించగల సత్తా గలిగిన అనేక మంది నాయకులు తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజంపేట నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, వైద్య కళాశాల తో పాటు జిల్లా కేంద్రం కూడా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లడం, అన్నమయ్య వరద బాధితులకు నేటికీ సంపూర్ణ న్యాయం జరగకపోవడం, భూ కబ్జాలు వంటి విపరీత ధోరణితో వైసిపి ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని తెలిపారు. ఇటువంటి నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ విజయం నల్లేరుపై నడకేనని అన్నారు. తమ నాయకుడు మేడా విజయ శేఖర్ రెడ్డి జిల్లా కేంద్రం ఉద్యమంలో చురుకుగా వ్యవహరించాడని ఆయనపై వ్యక్తిగత కేసులు కూడా నమోదు చేయించారని, మేడా విజయ శేఖర్ రెడ్డికు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలలో విశేషమైన ఆదరాభిమానాలు ఉన్నాయని, ప్రత్యేకించి మేడా విజయ శేఖర్ రెడ్డి యువతకు రోల్ మోడల్ గా నిలుస్తున్నాడని అన్నారు. ఆయనకు నియోజకవర్గ టికెట్ కేటాయిస్తే సునాయాసంగా గెలిపించుకుంటామని తెలిపారు. ఆయనకే కాక మరెవరికైనా టికెట్ కేటాయించినా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని టిడిపి గెలుపే తమ ఎజెండా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట టిడిపి సీనియర్ నాయకులు చింతగింజల సుబ్రమణ్యం (వ్యాపారవేత్త), గాదె డాక్టర్ శివకుమార్, పలుకూరి దత్తాత్రేయులు, మోగుదుల నరసింహులు, తులసి దిలీప్‌కుమార్, చేపూరి బాలఆంజనేయులు, చేపూరి బాలకృష్ణయ్య, పుత్త మల్లికార్జున, బిళ్ళ నవీన్ కుమార్, భాస్కర్ రెడ్డి, సాలాబాద్ వెంకటసుబ్బయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

కాసులు కురిపించిన వేరుశనగ

4 ఎకరాలలో సాగు అద్భుతం- ఎకరాకు 50 నుంచి 60 బస్తాల దిగుబడి

కష్టానికి ఫలితం దక్కిందన్న రైతు రమణారెడ్డి

విశాలాంధ్ర-పులివెందుల: ఆరుగాలం కష్టించే రైతన్న కు అప్పుడప్పుడు అదృష్టం కూడా కలిసి వస్తుంది. అంతే కాదు కలిసొచ్చే కాలానికి నడసొచ్చే కొడుకు వస్తారన్నట్లు కూడా అదృ ష్టం తలుపుతడుతుంది. సాలు మీద సాలు దున్నితే చచ్చు నేలను కూడా పండించగల సామర్థ్యం అన్న దాతకు ఉంది. అసాధ్యమన్నది సుసాధ్య మని నిరూపించాడు ఓ రైతు.. వ్యవసాయంటే పండుగ అని కూడా రుజువు చేశాడు. వివరాల్లోకి వెళితే... పులివెం దుల నియోజకవర్గం సింహాద్రిపురం గ్రామంలో సోమల వెంకటరమణారెడ్డి అను రైతు వ్యవసాయం సాగిస్తున్నాడు. కష్టమొచ్చినా నష్టమొ చ్చినా వ్యవసాయమే పరమావధిగా జీవనం సాగిస్తున్నాడు. తనకున్న నాలుగు ఎకరాల పొలం లో వేరుశనగ పంట వేశాడు. తన కష్టానికి ఫలితం దక్కిం దంటున్నాడు రైతు వెంకటరమణారెడ్డి. ఆయన మాట్లాడు తూ నాలుగు ఎకరాల పొలంలో చీని చెట్లు పెంపకం చేపట్టానన్నారు. ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు కావస్తోం దన్నారు. బహుశా చీనీ చెట్లు కూడా కాపుదశకు చేరుకున్నాయని తెలిపారు. ఈ క్రమంలో అంతర్ పంటగా 1418 అనురకం కంపెనీ విత్తనా లతో వేరుశనగ పంట సాగిం చానని వెల్లడించారు. సాగు కోసం చెక్క, సమృద్ధి 14-15-14 అనురకం ఎరువులను ఉపయో గించానని తెలిపారు. పంట సాగు కు రూ. 1.50 లక్షల పెట్టుబడి వినియోగించినట్లు రైతు వెంకట నారా యణ రెడ్డి తెలిపారు. నాలుగు నెలల 10 రోజులకు దిగుబడి చేతి కందినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎకరాకు సుమారు 50 నుంచి 60 బస్తాల దిగుబడి వచ్చినట్లు అంచనా వేశాడు. ధర బస్తా (40 కిలోలు) రూ. 2300లు పలుకుతు న్నట్లు తెలిపారు. వెంకట రమణారెడ్డి వంటి రైతులకు ప్రభుత్వం ప్రోత్సహిం చడం లేదా మరింత వెసులుబాటు కల్పిస్తే మరెందరో రైతులు ఆశించిన దిగుబడి సాధిస్తారు. ఈ దపా చేతికిందిన వేరుశనగ దిగుబడి తనకు సంతృప్తి నిచ్చినట్లు సాగు రైతు పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో కష్టనష్టాలు ఉంటాయని నిరుత్సాహానికి గురయ్యే రైతులకు రైతు వెంకటరమణారెడ్డి ఒక స్ఫూర్తి.

నిరాశపరచిన ప్రజాగళం: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లె: పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామంలో బిజెపి, టిడిపి, జనసేన ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజాగళం ప్రజలను నిరాశ నిస్పృహ లకు గురిచేసిందని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వేంపల్లి లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా గళం సభ లో ప్రధాని ప్రసంగం రాష్ట్ర ప్రజలను తీవ్ర నిరాశా నిస్పృహ లకు గురి చేసిందన్నారు. ప్రత్యేక హోదా ప్రస్తావనే లేదని, ప్రత్యేక ప్యాకేజీ ఊసే లేదని అలాగే రాజధాని మాటే లేదని పోలవరం అంశమే లేదని విశాఖ ఉక్కు ప్రస్తావనే లేదని తెలిపారు. మోడీ మళ్లీ ఏపికి టోపీ పెట్టాడని ఎద్దేవా చేశారు. చంద్ర బాబు,పవన్ కళ్యాణ్ మోడీ భజన లో తరించిపోయారని విమర్శించా రు..చంద్ర బాబు చెక్క భజన బాబు గా,పవన్ కళ్యాణ్ భజన కళ్యాణ్‌గా మారిపోయారని మండిపడ్డారు. మోడీ అంటే మోసం,మోడీ అంటే ద్రోహం, మోడీ అంటే అన్యాయం అని మరోసారి నిరూపితమైం దన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందా లంటే ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని, కాంగ్రెస్ అధికారం లోకి వస్తే 6 సూత్రాల కార్యక్రమం అమలు చేస్తుందని తెలిపారు. ఒక్కసారి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.

టీడీపీ అధికారంలోకి రాగానే అభివృద్ధి చేసి చూపిస్తాం

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్రం లో అధికారం లోకి వచ్చిన వెంటనే అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామని తెలుగుదేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి రెడ్డప్పగారి మాధవి రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం నగరంలోని 12వ డివిజన్ బూతు నెంబర్ 185 శ్రీనగర్ లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని చేపట్టారు చంద్ర బాబు సూపర్ సిక్స్ పథకాల ను గడపగడపకు తీసుకెళ్తూ శంఖారావం కార్యక్రమం విజయవంతం చేస్తూ మాధవి రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజల ను కోరుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో జగన్ పరిపాలన చూసి ప్రజలు విసిగిపోయారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సానపరెడ్డి రవి శంకర్ రెడ్డి, నాయకులు జయరాం, బొజ్జ తిరుమలేష్, బుర్రి రెడ్డి యాదవ్, జనసేన నాయకులు తుంగా రమణయ్య ,శివ ,తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాజంపేటలో వరుస దొంగతనాలు

25 గ్రాముల బంగారు,12 వేల నగదు చోరీ

విశాలాంధ్ర - రాజంపేట: రెండవ కువైట్ గా పిలవబడే రాజంపేట పట్టణం లో జరుగుతున్న వరుస దొంగ నాలతో ప్రజానికం భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ, మండల పరిధిలో ఎక్కడో ఒక చోట దొంగలు రెచ్చిపోతు న్నారు. రోజు రోజుకి పెరిగిపోతున్న దొంగతనాలు, వరుస దొంగతనాలతో రాజంపేట వాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సోమవారం తెల్లవారుజామున పట్టణం లోని ఉస్మాన్ నగర్ లో ఆలియా అనే మహిళ ఇంటిలోలేని సమయంలో చొరబడి 25 గ్రాముల బంగారు నగలు, ?12000/- రూపాయలు నగదు దోచుకుని వెళ్లారు.ఇంట్లో ఎవ్వరూ లేనిసమయంలో ఇంటిలోకి జొరబడి బీరువాలు పగలగొట్టి అందులోని నగదు, బంగారు దోచుకుపోయినట్లు బాధితురాలు తెలిపింది. బాధితురాలు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో రాజంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మద్దయ్య ఆచారి పేర్కొన్నారు.

పోలీస్‌స్టేషన్ ఎదుట వ్యక్తి ఆత్మాహత్యాయత్నం

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సై భక్తవత్సలం వేధింపులకు తట్టుకోలేక పసుపులేటి కిషోర్ కుమార్ పోలీస్ స్టేషన్ ఎదుటనే వాస్మాయిల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి. ఈశ్వర్ పాత్రికే యులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికే యులతో పసుపులేటి కిషోర్ కుమార్ గత పది రోజులుగా పెద్ద మనుషుల చుట్టూ తిరుగుతూ తన భార్యకు రాయచోటి కోర్టులో విడాకులు కేసు నమోదు చేసుకున్నప్పటికీ రాయ చోటి అర్బన్ ఎస్ఐ భక్తవత్సలం బలవంతంగా కిషోర్ కుమార్‌ను భార్యతోనే కాపురం చేయాలంటూ గత రెండు రోజులుగా వేధించడం వల్ల కిషోర్ కుమార్ వాస్మాయిల్ తాగినాడని ఆయన అన్నారు. బాధితుడు కిషోర్ కుమార్ మాట్లాడుతూ తన భార్య నుండి ఆమె బాయ్ ఫ్రెండ్ నుండి ప్రాణభయం ఉందని రాయచోటి పట్టణం గాంధీ బజారుకు చెందిన పసుపులేటి కిషోర్ కుమార్ గత పది రోజులుగా పెద్ద మనుషుల చుట్టూ తిరుగుతూ తన భార్యకు రాయచోటి కోర్టులో విడాకులు కేసు నమోదు చేసుకున్నప్పటికీ ఎస్సై భక్తవత్సలం బలవంతంగా పోలీస్ స్టేషన్ పిలిపించి అదే భార్యతోనే కాపురం చేయాలంటూ గత రెండు రోజులుగా వేధించడం వలన కిషోర్ కుమార్ పోలీస్ స్టేషన్ ఎదుటనే వాస్మాయిల్ తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం ఇతను ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడు.

రాయచోటి పోలీసులే స్వయంగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా మెరుగైన వైద్యం కోసం రాయచోటి ఏరియా ఆసుపత్రి వైద్యులు రిమ్స్ రెఫర్ చేశారు. దీనంతటికీ కూడా రాయచోటి అర్బన్ ఎస్సై భక్తవత్సలమే ప్రధాన కారకుడు. ఇతనిపై తక్షణం కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.ఈశ్వర్ డిమాండ్ చేశారు.

అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం

అఖండ మెజారిటీ గెలుపే లక్ష్యంగా అడుగులు: టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-రాజంపేట : తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించి రాజంపేట నియోజకవర్గంలో అఖండ మెజారిటీ గెలుపే లక్ష్యం గా ముందుకు సాగడం జరుగుతుందని టిడిపి నాయకులు తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గం టిడిపి నాయ కులు మేడా విజయ శేఖర్ రెడ్డి (మేడా బాబు) ఆదేశా నుసారం సోమవారం జాతీయ రహదారిలో గల టిడిపి కార్యాలయం నందు రాజంపేట పట్టణ 15వ వార్డు టిడిపి నాయకులు చందా సుబ్రహ్మణ్యం, తెలుగు యువత ఉపాధ్యక్షులు చీనేపల్లి హరీష్, ఎస్సీ నాయకులు పందికాళ్ళ జయరాం, ముస్లిం నాయకులు షేక్ అలీ, రాము యాదవ్ లు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గంలో టీడీపీకి బలమైన అభ్యర్థి లేరని వైసిపి నాయకులు దుష్ప్ర చారం చేస్తున్నారని, నియోజకవర్గంలోని ఆరు మండలాల లోనూ పార్టీని ఒంటిచేత్తో గెలిపించగల సత్తా గలిగిన అనేక మంది నాయకులు తెలుగుదేశం పార్టీ టికెట్ కోసం వేచి చూస్తున్నారని తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాజంపేట నియోజకవర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని, వైద్య కళాశాల తో పాటు జిల్లా కేంద్రం కూడా ఇతర ప్రాం తాలకు తరలి వెళ్లడం, అన్నమ య్య వరద బాధితులకు నేటికీ సంపూర్ణ న్యాయం జరగకపోవ డం, భూ కబ్జాలు వంటి విపరీత ధోరణితో వైసిపి ప్రజలలో విశ్వాసం కోల్పోయిందని తెలిపా రు. ఇటు వంటి నేపథ్యంలో రాజంపేట నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ విజయం నల్లేరుపై నడకేనని అన్నారు. తమ నాయకుడు మేడా బాబు జిల్లా కేంద్రం ఉద్యమంలో చురు కుగా వ్యవహరించాడని ఆయనపై వ్యక్తిగత కేసులు కూడా నమోదు చేయించారని, మేడా బాబుకు నియోజక వర్గ వ్యాప్తంగా ప్రజలలో విశేషమైన ఆదరాభిమానాలు ఉన్నా యని, ప్రత్యేకించి మేడా బాబు యువతకు రోల్ మోడల్ గా నిలుస్తున్నాడని అన్నారు. ఆయనకు నియోజక వర్గ టికెట్ కేటాయిస్తే సునాయాసంగా గెలిపించుకుం టామని తెలి పారు. ఆయనకే కాక మరెవరికైనా టికెట్ కేటాయించినా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, టిడిపి గెలుపే తమ ఎజెండా అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ధనుంజయ నాయుడు, గుగ్గిళ్ళ సుబ్బరాయుడు, ఎల్లంరాజు పల్లి శ్రీనివాసులు రెడ్డి, చుక్కా వెంకటేశ్వర్లు, మండెం నాగరాజు, చుక్క కొండయ్య, టంగుటూరు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

65 కుక్కకాటు కేసులు నమోదు

కమీషనర్‌కు డా. శ్రీనాథరెడ్డి వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలో వీధి కుక్కల స్వైరవి హారం అధికమై చాలా మంది వాటి బారిన పడి గాయాలపాలవుతున్న ఘటనలపై అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ శ్రీనాథరెడ్డి సోమవారం మున్సిపల్ కమీషనర్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కుక్కలను నియంత్రించాలంటూ డాక్టర్‌తో పాటు పురపాలిక కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డి కూడా కమీషనర్‌తో చర్చించారు. అర్బన్ హెల్త్ సెంటర్‌లో ఈ నెల 1వ తేదీ నుండి ఇప్పటి వరకు 32 కుక్కకాటు కేసులు నమోదు కాగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో 33 కేసులు నమోదు కావడాన్ని బట్టి కుక్కల దాడు లు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహిం చవచ్చు. మరికొంతమంది క్షత గాత్రు లు నేరుగా ప్రైవేటు ఆసుపత్రు లను సైతం ఆశ్రయిస్తున్నారు. వీధి కుక్కల బెడదపై ఆయా ప్రాంతాల ప్రజలు ఫిర్యాదులు చేసినప్పటికీ వాటిని నియం త్రిం చేందుకు పురపాలి క యం త్రాంగం చర్యలు తీసుకున్న పాపాన పోలేదన్న విమర్శలు బలంగా ఉన్నా యి. ఇప్పటికైనా అధికారులు స్పందిం చాలని పురప్రజలు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ మున్నార్ బాషా మృతి

విశాలాంధ్ర - కమలాపురం : నగర పంచాయతీ పరిధి లోని బీడీ కాలనీలో నివాసం ఉంటున్న ఆంధ్ర ప్రగతి గ్రామీ ణ బ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్ గా విధు లు నిర్వహిస్తున్న మున్నార్ భాషా (42) అనారోగ్యంతో తిరుపతిలో ఆసుపత్రిలో చికిత్స పొందు తూ ఆది వారం రాత్రి మృతి చెందినట్లు బంధు వులు తెలిపా రు. మృతుడు శని వారం మెరుగైన చికిత్స కోసం తిరు పతికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు పలువురు నేతలు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

వాహనాల తనిఖీ

విశాలాంధ్ర సుండుపల్లి : రాష్ట్రవ్యాప్తం గా సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున సోమవారం సుండుపల్లె మండల కేంద్రంలో వాహనాల తనఖీ నిర్వహించినట్లు ఏ.ఆర్ ఎస్సై నారాయ ణ తెలిపారు. అనుమానిత వాహ నాలను రాయచోటి ప్రధాన రహదా రిలో నిలిపి ఎక్కడనుండి వస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారు ఎందుకు వచ్చారని అడిగి తెలుసుకున్నారు. వాహనాల మీ ద పార్టీ గుర్తులతో ఉన్న స్టిక్కర్లను తొల గించారు. ఈ కార్యక్రమంలో ఈఓపి ఆర్డి సురేష్ బాబు,పాల్గొన్నారు.